# శంషాబాద్‌ను చార్మినార్ జోన్‌లో కలపొద్దు

## శంషాబాద్ ను ప్రత్యేక జోన్ చేయాలి
## అఖిలపక్ష నాయకుల డిమాండ్
## ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా
## శంషాబాద్‌లో నిరాహార దీక్షలు

విశ్వంభర, రాజేంద్రనగర్:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి విస్తరణలో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శంషాబాద్‌లో అఖిలపక్ష నాయకులు ఉద్యమ బాట పట్టారు. శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అఖిలపక్ష రిలే నిరాహార దీక్షలను శుక్రవారం ప్రారంభించారు.అంతర్జాతీయ విమానాశ్రయం, పారిశ్రామిక ప్రాంతాలు, ఐటీ హబ్‌లతో వేగంగా అభివృద్ధి చెందుతున్న శంషాబాద్ ప్రాంతాన్ని చార్మినార్ జోన్‌లో విలీనం చేయడం అన్యాయమని నాయకులు పేర్కొన్నారు.ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు నష్టం కలిగిస్తోందని విమర్శించారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,రాజేంద్రనగర్ నియోజకవర్గంపై పక్షపాత ధోరణి చూపకుండా శంషాబాద్ అభివృద్ధికి ప్రత్యేక జోన్ స్టేటస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శంషాబాద్ ప్రత్యేకతను కాపాడుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.సీపీఐ నాయకులు మాట్లాడుతూ,ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, స్థానికుల అభిప్రాయాలను గౌరవించి శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాల కోసం ఈ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ,పార్టీ లైన్లకు అతీతంగా శంషాబాద్ భవిష్యత్తు కోసం ఐక్యంగా పోరాడుతున్నామని, చార్మినార్ జోన్‌లో విలీనాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు మాట్లాడుతూ,శంషాబాద్ అభివృద్ధిని అడ్డుకునే నిర్ణయాలను సహించబోమని హెచ్చరించారు. ప్రత్యేక జోన్ ప్రకటించే వరకు ఉద్యమం, రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, సీపీఎం నాయకుడు మల్లేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, సీనియర్ నాయకుడు కొనమోళ్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, చిన్నగండు రాజేందర్, ఎంఆర్‌పీఎస్ టౌన్ అధ్యక్షుడు భాస్కర్, రమేష్, సాగర్, విద్యార్థి నాయకుడు ఆనంద్ ముదిరాజ్, ప్రణయ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## 26వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు

విశ్వంభర, హైదరాబాద్:



రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన 26వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు%-%2025 శనివారం మౌలాలిలోని ఆర్‌పిఎఫ్ శిక్షణా కేంద్రంలో ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తిని పెంపొందించడంలో పోలీస్ బ్యాండ్‌ల పాత్ర కీలకమని అన్నారు. మార్షల్ సంగీతం బలగాలకు ఉత్సాహాన్ని నింపుతుందని, ప్రజలకు స్నేహితుల్లా సేవలందించడం పోలీస్ బలగాల బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సుసంపన్నంగా నిర్వహించిన ఆర్‌పిఎఫ్‌ను అభినందించారు.ఈ పోటీల్లో రాష్ట్ర పోలీస్ బలగాలు, కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు సహా 24 జట్లు పాల్గొనగా, దేశవ్యాప్తంగా 1307 మంది బ్యాండ్ సిబ్బంది (1083 పురుషులు, 224 మహిళలు) తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన బ్యాండ్‌లకు అవార్డులు, ట్రోఫీలు అందజేశారు. అంతకుముందు పోటీల వివరాలతో కూడిన పత్రికను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ సోనాలి మిశ్రా (ఐపిఎస్), దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, నేషనల్ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్, ఇంటెలిజెన్స్ బ్యూరో ప్రత్యేక డైరెక్టర్ మహేష్ దీక్షిత్, దక్షిణ మధ్య రైల్వే ఐజి కమ్ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమా సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 ఫలితాలలో సత్తా చాటిన బొడ్డు లింగరాజు

విశ్వంభర, మునగాల:



తెలంగాణ ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించిన గ్రూప్-3 ఫలితాలలో మండల పరిధిలోని బంాఖత్‌రీడెం గ్రామానికి చెందిన బొడ్డు యలమంచి- మంగమ్మ ల కుమారుడు బొడ్డు లింగరాజు ప్రతిభచూపి ఇంటర్మీడియట్ బోర్డులో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించాడు. బొడ్డు లింగరాజు ఒకటి నుండి 10వ తరగతి వరకు బరాఖతూడెం గ్రామం లోని ప్రాధమిక పాఠశాల, ఉన్నతపాఠశాల, ఇంటర్మీడియట్ కోదాడలోని క్రాంతి కళాశాల, డిగ్రీ కోదాడ త్రివేణి డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించారు. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడుతూ మా అమ్మ ప్రోత్సాహంతోనే చదువుకునే ఈ ఉద్యోగం సాధించానని, గ్రూప్- 2లో ఉద్యోగం సాధించాలన్నదే నా పట్టుదల అని తెలిపారు. ఈ సందర్భంగా లింగ రాజును గ్రామస్తులు, స్నేహితులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# డిజిటల్ పేమెంట్ చెల్లింపులకు కియోస్క్

విశ్వంభర, హనుమకొండ:



ప్రపంచం మొత్తం డిజిటలైజేషన్ గా మారుతున్న తరుణంలో ప్రతి ఒక్క వినియోగదారుడు తమ నెల వారి కరెంట్ బిల్లులను ఆన్ లైన్ లో చెల్లించాలని టిజిఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కోరారు . శనివారం హన్మకొండ నక్కలగుట్ట లోని విద్యుత్ బిల్లుల చెల్లింపు కార్యాలయంలో యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఏర్పాటు చేసిన "డిజిటల్ పేమెంట్ కియోస్క్" ను సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అధికారికంగా ఆరంభించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ . వినియోగదారులకు నగదు రహిత చెల్లింపు చేసేలా "డిజిటల్ పేమెంట్ కియోస్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు . ఇక్కడకు వచ్చిన వినియోగదారులకు ఆన్ లైన్ లో చెల్లించే విధంగా చూసేలా ఉద్యోగిని నియమించాలని చెప్పారు .అలా ఆన్ లైన్ లో చెల్లించే విధంగా చెల్లింపు చేయడం వలన మరుసటి సారి వినియోగదారుడు ఆన్ లైన్ ద్వారా తన నెల వారి విద్యుత్ బిల్లులు చెల్లింపు చేయడం వలన ప్రతి ఒక్కరు ఆన్ లైన్ కు మొగ్గు చూపుతారని అన్నారు . వినియోగదారులు ఇక్కడ అందుబాటులో ఉంచిన కియోస్క్ ద్వారా తక్కువ సమయంలో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని పేర్కొన్నారు . కియోస్క్ లో సంబంధిత విద్యుత్ బిల్లు పైన ఉన్న యూనిక్ సర్వీస్ నంబర్ నమోదు చేస్తే సంబంధిత వివరాలు కనిపిస్తాయని, అందులో పేమెంట్ ఆప్షన్ కు వెళ్ళగానే క్యూఆర్ కోడ్ వస్తుందని, వినియోగదారుని మొబైల్లో యూపిఐ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి బిల్లు చెల్లించవచ్చని అన్నారు . ఇది చాల సులభం , సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు . వినియోగదారులు ఇకపై నగదు తీసుకురావాల్సిన అవసరం లేదని, చిల్లర సమస్యలు, కౌంటర్ రద్దీ, వేచి ఉండే సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని తెలియజేశారు. యూనియన్ బ్యాంకు మద్దతుతో ఉద్యోగులకు కోటి రూపాయల బీమా అందిస్తున్నామని చెప్పారు . సాంకేతికతను అందిపుచ్చుకొని వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ శ్రీ వి. తిరుపతి రెడ్డి , సీజియం ఆర్ .చరణ్ దాస్, జియం శ్రీని వాస్, వెంకట కృష్ణ , జయరాజ్ , హన్మకొండ ఎస్ఏఓ నవీన్ కుమార్, డి .ఈ టెక్నికల్ విజయేందర్ రెడ్డి, హన్మకొండ టౌన్ డి .ఈ సాంబ రెడ్డి , యూనియన్ బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ యం. రవీంద్ర బాబు , డిజిఎం రీజినల్ హెడ్ గంటి. కమలాకర్, వై. శ్రీకాంత్ కుమార్, ఏజీఎం, కార్పొరేట్ బిజినెస్ సెంటర్ హైదరాబాద్, డిప్యూటీ రెజినల్ హెడ్ మహేష్ , మేనేజర్ నక్కలగుట్ట కుందన్ కుమార్ , రవి కుమార్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు .

## అశోక్ తల్లిదండ్రులకు నివాళులర్పించిన డేవిడ్ కడియం

విశ్వంభర, రామన్నపేట:



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలానికి చెందిన డాక్టర్ అశోక్ తల్లి ఇటీవలే మరణించి కొన్ని రోజులవగా, వారి దశదిన కర్మకు అనివార్య కారణాల వల్ల హాజరు కాలేదని, శనివారం రోజు డాక్టర్ అశోక్ గురువర్యులు డేవిడ్ కడియం దంపతులు డేవిడ్ కడియం, విజయ ఎలిజబెత్ వచ్చి డాక్టర్ అశోక్ తల్లిదండ్రుల ఫోటోలకు పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ అశోక్ ను పరామర్శించి తల్లి తండ్రి కోల్పోయిన అశోక్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి రానున్న రోజులలో ధైర్యంతో ముందుకు పోవాలని అన్ని విధాలా మేము ఉంటామని ధైర్యం చెప్పారు. తన గురువర్యులు ఎప్పటికప్పుడు ధైర్యం చెప్పి ఇప్పటివరకు అండగా ఉంటున్నందుకు, సొంత కుటుంబ సభ్యులుగా గురువర్యులు ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తూ ముందుకు నడుపుతున్నారని సార్ బాటలో నడవడం గొప్ప విషయం అని తన కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశ్వంభర, రామన్నపేట:



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామ వాస్తవ్యులు అయినా రేపాక బాలకృష్ణ సతీమణి శ్రీమతి రేపాక అనూష మరణించిన వార్త తెలుసుకొని, కొమ్మాయిగూడెం గ్రామ నూతన సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి వారిని పరామర్శించి, వారి కుటుంబాన్ని ఓదార్చి, తన వంతు ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.

## మునగపాటి నవీన్ ను కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు

విశ్వంభర. మహేశ్వరం :



మహేశ్వరం మండల్ కేంద్రంలోని గత స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన మహేశ్వరం గ్రామానికి చెందిన మునగపాటి నవీన్ మహేశ్వరం గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన శుభ సందర్భంగా. మహేశ్వరం నాయి బ్రాహ్మణ సంఘం .మహేశ్వరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మునగపాటి నవీన్ ని నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు శనివారంమర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవీన్ నివాసంలో ఆయనను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచులకు, వార్డు మెంబర్లకు ఘన సన్మానం

విశ్వంభర, త్రిపురారం:



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హాలియా పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి, తెలంగాణ తల్లి అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకునివాళులర్పించారు. ఈ క్రమంలో త్రిపురారం మండలం నుంచి వివిధ గ్రామ పంచాయతీల నుంచి గెలుపొందిన సర్పంచులు, వార్డ్ మెంబర్లకు సన్మాన ప్రక్రియలో భాగంగా త్రిపురారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన బిఆర్ ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా గెలుపొందిన బైరం లక్ష్మి కృష్ణ గారిని శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి, సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పామోజు వెంకటాచారి, జంగిలి శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి దస్తగిరి, నగిరి శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ,మాజీ మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ కు అయ్యప్ప స్వాముల సన్మానం

విశ్వంభర, రామన్నపేట:



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో నూతన సర్పంచ్ గా ఎన్నికైన బొడ్డుపల్లి వెంకటేశం ను శనివారం ఆ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, పొన్న ఉప్పలయ్య, సూరపల్లి నాగరాజు, గజ్జల రాజు, గాదే గౌరీ శంకర్, శానకొండ శ్రీధర్, ఆళ్ల లింగస్వామి, జంపాల గిరిబాబు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

విశ్వంభర, ఆమనగల్లు:



పట్టణంలోని లిటిల్ స్కాలర్స్ టెక్నో పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం కల్చరల్ - ట్రెడిషనల్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు. 70 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. అలాగే సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నర్సరీ నుండి రెండవ తరగతి విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణ అలరించింది. పాఠశాల చైర్మన్ అల్లాజి గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసమే ఈ స్వపరిపాలన దినోత్సవం అని విద్యార్థులు అందరూ తమ బాధ్యతను చాలా చక్కగా నిర్వహించారని భవిష్యత్తులో బాగా చదివి మంచి స్థానానికి ఎదిగి గురువులకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని తెలియజేశారు. కార్యక్రమంలో అడ్వైజర్ సుదర్శన్ రెడ్డి, కరస్పాండెంట్ సుజాత, డైరెక్టర్ సావిత్రి ఉపాధ్యాయులు శివలింగం, చెన్నయ్య, యాదయ్య, హైమావతి శ్రీ చైతన్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్

విశ్వంభర,సూర్యాపేట:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో సూర్యాపేట మండలం లోని బాలెంల గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన గాలి మమత %-% నాగేష్ , తమ బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాత్రి శేఖర్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి మరియు స్ప్రెడ్ ఇండియా చైర్మన్ శ్రీ పటేల్ శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పించుకొని అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్‌గా ఎన్నికైన గాలి మమత - నాగేష్ ని హృదయపూర్వకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి, బాలెంల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకే కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారపల్లి ప్రభాకర్, ఆలకుంట్ల ముతిలింగం, పలాస నరేష్ గౌడ్, కల్లపల్లి ప్రశాంత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశ్వంభర, హైదరాబాద్:

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం నాయినోనీపల్లి మైసమ్మ తల్లి అమ్మవారిని యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో యాదవ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బోయిని మహేష్ యాదవ్,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు అంకం గోపాల్ యాదవ్,ఆలయ కమిటీ ధర్మకర్త బుడుగు శ్రీనివాస్ యాదవ్,ఆలయ పూజారి బంగారయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

## వితంతువులకు హనీష్ ఫౌండేషన్ ద్వారా ఉపాధి

విశ్వంభర, కూకట్పల్లి:



కూకట్పల్లి నియోజకవర్గం సర్దార్ పటేల్ నగర్ లో హనీష్ ఫౌండేషన్ కొడవలి గోవర్ధని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బండి రమేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి లోగోను, ఆవిష్కరించారు. నిర్వాకురాలు మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించడమే తమ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఎవరైతే ఒంటరి మహిళలు, ఆరోగ్య, విద్య, సమస్యలతో బాధపడుతూ తమకు ఎలాంటి ఉపాధి లేక ఉన్న మహిళలకు తమ ఫౌండేషన్ ద్వారా ఉచిత టైలరింగ్ శిక్షణ ఇచ్చి వారికి అండగా నిలబడడం కోసం ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఇంచార్జ్ కూకట్పల్లి నియోజకవర్గం బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,ఫౌండర్ అనిల్ కుమార్, కో ఫౌండర్ హర్షిత కొడవలి, డైరెక్టర్ అనిల్ కుమార్, కో డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.